ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -244 పేజీలు - 08 వెల - 04/- ఆదివారం 6 జులై 2025

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు...

## సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

- సీఎం చంద్రబాబు నివాసంలో ముగిసిన సీఆర్డీఏ 50వ సమావేశం
- రాజధానిలో అదనంగా 20,494 ఎకరాల భూ సమీకరణకు ఆమోదం
- హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లకు ఆర్ఎఫ్‌పీ పిలిచేందుకు గ్రీన్ సిగ్నల్
- నగరంలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఓకే
- నిర్మాణ పనుల కోసం ఇసుక డ్రెడ్జింగ్‌కు సీఆర్డీఏకు అనుమతి
- గోపీచంద్ అకాడెమీ సహా 16 సంస్థలకు భూ కేటాయింపులు



విజయవాడ**జూలై 5 ఆంధ్ర ప్రగతి :** రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాజధాని పరిధిలో అదనంగా 20 వేల ఎకరాలకు పైగా భూమిని సమీకరించేందుకు రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్డీఏ) అథారిటీ ఆమోదం తెలిపిందిమిగతాది 2లో...



# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..

## గోయల్ గుండెలు బాదుకుంటారు: రాహుల్ గాంధీ

2లో

# ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా...

## ప్రపంచంలోనే 4వ స్థానం!



2లో

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం
- లైంగిక దాడులపై సదస్సులో సిఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,**జూలై 5 ఆంధ్ర ప్రగతి :** చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు.మిగతాది 2లో...

# ఆసుపత్రి నుంచి మాజీ సీఎం కేసీఆర్ డిశ్చార్జ్



- పూర్తిగా కోలుకున్న మాజీ సీఎం కేసీఆర్
- సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి శనివారం డిశ్చార్జ్
- ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించిన వైద్యులు
- చక్కెర, సోడియం స్థాయిలు అదుపులోకి వచ్చినట్లు స్పష్టం
- నందినగర్‌లోని నివాసానికి చేరుకున్న కేసీఆర్

హైదరాబాద్,**జూలై 5 ఆంధ్ర ప్రగతి :**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకున్నారు. గురువారం సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరిన ఆయన, ఈ రోజు సంపూర్ణ ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. అనంతరం ఆయన నేరుగా నందినగర్‌లోని తన నివాసానికి చేరుకున్నారు. ఈ నెల 3వ తేదీన జ్వరంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలు గణనీయంగా పెరగడం, సోడియం స్థాయిలు పడిపోవడంతో కేసీఆర్‌ను కుటుంబసభ్యులు హుటాహుటిన యశోద ఆసుపత్రిలో చేర్పించిన విషయం తెలిసిందే. ప్రత్యేక వైద్య బృందం పర్యవేక్షణలో ఆయనకు చికిత్స అందించారు.
ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి పూర్తిగా నిలకడగా ఉందని యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ఆయన రక్తంలో చక్కెర, సోడియం స్థాయిలు సాధారణ స్థితికి చేరాయని స్పష్టం చేశారు. జ్వరం కూడా తగ్గడంతో నిన్నటి నుంచే ఆయన ఉత్సాహంగా ఉన్నారని, పార్టీ నేతలతో కూడా మాట్లాడారని తెలిసింది. ఆరోగ్యం పూర్తిగా కుదుటపడటంతో ఆయన్ను డిశ్చార్జ్ చేసేందుకు వైద్యులు అనుమతించారు.

# కృష్ణాకు జలకళ

- జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి లక్షా 20వేల క్యూసెక్కుల వరద
- శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ కు 67 వేల క్యూసెక్కుల నీరు
- శ్రీశైలంలో ప్రస్తుత నీటి మట్టం 873.90 అడుగులు



2లో

# రాష్ట్రాల మధ్య జీఎస్టీ సమాచారం పంచుకోవాలి

- రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో కీలక ప్రతిపాదన చేసిన పయ్యావుల కేశవ్
- జీఎస్టీపై ఢిల్లీలో జరిగిన ఆర్థిక మంత్రుల కమిటీ సమావేశం
- అనంతపురం నుంచి వర్చువల్‌గా పాల్గొన్న మంత్రి పయ్యావుల కేశవ్



2లో

# సుంకాలపై ట్రంప్ సంతకం..

- 12 దేశాల దిగుమతులపై సుంకాల విధింపునకు ట్రంప్ ఆమోదం
- కొన్ని దేశాలపై 70 శాతం వరకు సుంకాలు విధించే అవకాశం
- అమెరికాతో ఫలించని భారత అధికారుల చర్చలు
- వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల విషయంలో ప్రతిష్టంభన



2లో

# ఆకస్మిక గుండెపోటు మరణాలకు ఏఐతో చెక్...

- అమెరికా పరిశోధకుల కీలక ఆవిష్కరణ
- ఎంఆర్ఐ స్కాన్లు, ఆరోగ్య రికార్డులతో రిస్క్ అంచనా
- ప్రస్తుత విధానాల కన్నా అత్యంత కచ్చితమైన ఫలితాలు



2లో

# నిఫా వైరస్ కలకలం...

- టీనేజ్ అమ్మాయి మృతి
- కేరళలో మళ్లీ విజృంభించిన నిఫా వైరస్
- మలప్పురంలో 18 ఏళ్ల యువతి మృతి
- మృతురాలికి చికిత్స అందించిన 43 మంది వైద్య సిబ్బందికి క్వారంటైన్



# సుంకాలపై ట్రంప్ సంతకం..

**న్యూఢిల్లీ జూలై 5 ఆంధ్ర ప్రగతి :**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వాణిజ్య యుద్ధానికి తెరలేపారు. సుమారు 12 దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై కొత్తగా సుంకాలు విధించేందుకు ఉద్దేశించిన లేఖలపై ఆయన సంతకాలు చేశారు. దీంతో ఆ జాబితాలో భారత్ ఉందా లేదా అనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు భారత్ చేస్తున్న ప్రయత్నాలు ఇంకా ఓ కొలిక్కి రాలేదు.ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు. "నేను కొన్ని లేఖలపై సంతకాలు చేశాను. అవి సోమవారం వెల్లడవుతాయి. బహుశా 12 దేశాలకు వేర్వేరు మొత్తాల్లో డబ్బు, వేర్వేరు సుంకాలు ఉంటాయి" అని తెలిపారు. ఆయా దేశాల పేర్లను మాత్రం ఆయన సోమవారమే వెల్లడిస్తామని స్పష్టం చేశారు. ఈ కొత్త సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రావచ్చని, కొన్ని దేశాలపై ఇది 70 శాతం వరకు కూడా ఉండే అవకాశం ఉందని ట్రంప్ సంకేతాలు ఇచ్చారు.మరోవైపు అమెరికాతో మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు వెళ్లిన భారత ఉన్నతస్థాయి అధికారుల బృందం చర్చలు ముగించుకుని వెనక్కి వచ్చింది. అమెరికా కోరుతున్న వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తుల మార్కెట్ ప్రవేశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు అసంపూర్తిగా ముగిశాయి. భారత ప్రతినిధి బృందానికి ముఖ్య సంధానకర్త రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహించారు.జులై 9లోగా సుంకాల నుంచి మినహాయింపు పొందేందుకు ఇరు దేశాల మధ్య రాజకీయ స్థాయిలో చివరి నిమిషంలో ఒప్పందం కుదరవచ్చని ఇంకా ఆశలు మిగిలే ఉన్నాయి. అయితే, ఏ గడువుకూ లోబడి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోమని భారత వాణిజ్య మంత్రి పీయూశ్ గోయల్ ఇప్పటికే స్పష్టం చేశారు. దేశ ప్రయోజనాలకే తమ తొలి ప్రాధాన్యత అని ఆయన తేల్చిచెప్పారు.
అమెరికా వ్యవసాయ ఉత్పత్తులకు భారత్‌లో విస్తృత మార్కెట్ కల్పించాలన్నది ప్రధాన అడ్డంకిగా మారింది. ఈ అంశం దేశంలోని చిన్న రైతుల జీవనోపాధితో ముడిపడి ఉండటంతో భారత్ దీనిని సున్నితమైన విషయంగా పరిగణిస్తోంది. అదే సమయంలో భారత్ నుంచి ఎగుమతయ్యే టెక్స్‌టైల్స్, లెదర్, పాదరక్షలు వంటి వాటిపై సుంకాల రాయితీలు కోరుతోంది. దీంతో జులై 9 గడువు సమీపిస్తున్న వేళ ఏం జరగనుందనేది ఆసక్తికరంగా మారింది.

# అమరావతికి మరో 20 వేల ఎకరాలు...
# సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)
. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో జరిగిన 50వ సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో మొత్తం 7 ప్రధాన అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేశారు. ఇందులో భాగంగా అమరావతి, తుళ్లూరు మండలాల్లోని ఏడు గ్రామాల్లో కలిపి మొత్తం 20,494 ఎకరాల భూమిని సమీకరించాలన్న ప్రతిపాదనకు అథారిటీ పచ్చజెండా ఊపింది. దీంతో పాటు, రాజధానిలో అభివృద్ధి పనులను పరుగులు పెట్టించేందుకు మరికొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. మందడం, రాయపూడి, పిచుకలపాలెం వంటి ప్రాంతాల్లో హైడెన్సిటీ రెసిడెన్షియల్ జోన్లు, మిశ్రమ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆసక్తి వ్యక్తీకరణ (ఆర్ఎఫ్‌పీ) పిలిచేందుకు అనుమతించారు.
అంతేకాకుండా, అమరావతిలో నిర్మించనున్న ఫైవ్‌స్టార్ హోటళ్లకు సమీపంలో నాలుగు చోట్ల కన్వెన్షన్ సెంటర్లను నిర్మించే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది. రాజధాని నిర్మాణ పనులకు ఇసుక కొరత లేకుండా చూసేందుకు, ప్రకాశం బ్యారేజీ ఎగువన డీసిల్టేషన్ ప్రక్రియ ద్వారా ఇసుకను తవ్వుకునేందుకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చారు. రానున్న రెండేళ్లలో నిర్మాణాలకు 159.54 క్యూబిక్ మీటర్ల ఇసుక అవసరమవుతుందని అధికారులు అంచనా వేశారు. కేబినెట్ సబ్ కమిటీ చేసిన సిఫార్సుల మేరకు సీబీఐ, జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడెమీ, ఎమ్మెస్కే ప్రసాద్ క్రికెట్ అకాడెమీ, కిమ్స్ హాస్పిటల్ సహా 16 ప్రముఖ సంస్థలకు 65 ఎకరాల భూమిని కేటాయించేందుకు కూడా సీఆర్డీఏ అంగీకరించింది. వీటితో పాటు రాజధానిలోని ఈ-15 రహదారిపై ఆరు లేన్ల రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ) నిర్మాణానికి, పొట్టి శ్రీరాములు, అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నాల ఏర్పాటుకు స్థలం కేటాయించేందుకు కూడా ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా...
## ప్రపంచంలోనే 4వ స్థానం!

**న్యూఢిల్లీజూలై 5 ఆంధ్ర ప్రగతి :**
ఆదాయ సమానత్వం విషయంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఆదాయ పంపిణీలో అసమానతలను కొలిచే 'గిని సూచీ'లో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించి, ప్రపంచంలోనే 4వ స్థానంలో నిలిచింది. స్లోవాక్ రిపబ్లిక్, స్లోవేనియా, బెలారస్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి. అమెరికా, చైనాతో పాటు జీ7, జీ20 కూటమిలోని అన్ని అగ్ర దేశాలను భారత్ వెనక్కి నెట్టడం విశేషం.




ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, భారత్ 'గిని సూచీ' స్కోరు 25.5గా నమోదైంది. ఇదే సమయంలో చైనా (35.7), అమెరికా (41.8) వంటి దేశాలు భారత్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. 2011లో 28.8గా ఉన్న 'గిని' స్కోరు ఇప్పుడు గణనీయంగా మెరుగుపడటం, దేశ ఆర్థిక ప్రగతి ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందుతున్నాయనడానికి నిదర్శనమని సాంఘిక సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ ఘనత వెనుక దేశంలో పేదరికాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న స్థిరమైన విధానాలే ప్రధాన కారణమని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టం చేసింది. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశంలో సుమారు 17.1 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపింది. ఇదే సమయంలో, రోజుకు 2.15 డాలర్ల ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకుంటే, దేశంలో పేదరికపు రేటు 16.2 శాతం నుంచి కేవలం 2.3 శాతానికి పడిపోయింది.ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ద్వారా 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) సేవలు అందించడం వంటి కార్యక్రమాలు ఈ మార్పునకు దోహదపడ్డాయి. డీబీటీ ద్వారా మార్చి 2023 నాటికి రూ.3.48 లక్షల కోట్లు ఆదా అయినట్లు నివేదిక వెల్లడించింది. వీటితో పాటు, ఆయుష్మాన్ భారత్ కింద 41 కోట్ల మందికి ఆరోగ్య రక్షణ, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించడం వంటి పథకాలు కూడా ఆదాయ సమానత్వాన్ని పెంచడంలో

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..
## గోయల్ గుండెలు బాదుకుంటారు: రాహుల్ గాంధీ

అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవాలంటూ సవాల్ విసిరారు.మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఈ విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. గడువులను చూసి కీలక ఒప్పందాలపై తొందరపడబోమని, ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరితేనే ముందుకెళ్తామని ఆయన తెలిపారు.ఈ ఒప్పందంలో భాగంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తులపై సుంకాల మినహాయింపును భారత్ కోరుతోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక వస్తువులు, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే, పాడి, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనల నేపథ్యంలో ఆ డిమాండ్లకు భారత్ అంగీకరించడం లేదు. ఇప్పటికే చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగిరావడంతో జులై 9లోగా ఓ మధ్యంతర ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.



# కృష్ణాకు జలకళ

- **జూరాల నుంచి శ్రీశైలం జలాశయానికి లక్షా 20వేల క్యూసెక్కుల వరద**
- **శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ కు 67 వేల క్యూసెక్కుల నీరు**
- **శ్రీశైలంలో ప్రస్తుత నీటి మట్టం 873.90 అడుగులు**

విజయవాడ,**జూలై 5 ఆంధ్ర ప్రగతి :**
ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణా నదిలో వరద ప్రవాహం అధికమైంది. జూరాల ప్రాజెక్టు నుంచి 1 లక్షా 20 వేల క్యూసెక్కుల వరద శ్రీశైలం జలాశయానికి చేరుకుంటోంది. శ్రీశైలం నుంచి 67 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35 వేల క్యూసెక్కులు, కుడి గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 31 వేల క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జున సాగర్‌కు అధికారులు విడుదల చేస్తున్నారు.శ్రీశైలం జలాశయంలో నీటి మట్టం గరిష్ఠ స్థాయి 885 అడుగులు కాగా, ప్రస్తుతం 873.90 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 172.66 టీఎంసీలకు చేరుకుంది.

# రాష్ట్రాల మధ్య జీఎస్టీ సమాచారం పంచుకోవాలి
### రాష్ట్రాల ఆర్థిక మంత్రుల సమావేశంలో కీలక ప్రతిపాదన చేసిన పయ్యావుల కేశవ్

**న్యూఢిల్లీ జూలై 5 ఆంధ్ర ప్రగతి :**
జీఎస్టీ ఎగవేతలను సమర్థంగా అరికట్టేందుకు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం, సమాచార మార్పిడి అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. పన్ను ఎగవేతదారులను కట్టడి చేసేందుకు వీలుగా రాష్ట్రాల మధ్య జీఎస్టీ సమాచారాన్ని పంచుకోవాలని ఆయన కేంద్రానికి సూచించారు.దేశవ్యాప్తంగా జీఎస్టీ అమలు తీరు, ఎదురవుతున్న సవాళ్లపై చర్చించేందుకు వివిధ రాష్ట్రాల ఆర్థిక మంత్రుల కమిటీ శుక్రవారం ఢిల్లీలో సమావేశమైంది. ఈ ఉన్నత స్థాయి సమావేశానికి మంత్రి పయ్యావుల కేశవ్ అనంతపురం కలెక్టరేట్ నుంచి వర్చువల్ విధానంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక రాష్ట్రానికి చెందిన జీఎస్టీ వివరాలు ఇతర రాష్ట్రాలకు తెలిస్తే పన్ను ఎగవేతలను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్ తరఫున ఈ విధానాన్ని బలంగా ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు.అనంతరం, రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు, పన్ను ఎగవేతలను నిరోధించడానికి తీసుకుంటున్న చర్యలపై పయ్యావుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏపీలో జీఎస్టీ అధికారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత యాప్ అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని కమిటీ దృష్టికి తీసుకెళ్లారు. దీని ద్వారా పన్ను ఎగవేతలను సమర్థంగా గుర్తిస్తున్నామని, నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.ద

# ఆకస్మిక గుండెపోటు మరణాలకు ఏఐతో చెక్...

న్యూఢిల్లీ **జూలై 5 ఆంధ్ర ప్రగతి :**
ఆరోగ్యంగా ఉన్న యువత హఠాత్తుగా గుండె ఆగిపోయి ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి ఆకస్మిక మరణాలను ముందే పసిగట్టి, ప్రాణాలను కాపాడేందుకు అమెరికా పరిశోధకులు ఒక విప్లవాత్మక కృత్రిమ మేధ మోడల్‌ను అభివృద్ధి చేశారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న వైద్య మార్గదర్శకాల కన్నా ఇది ఎంతో కచ్చితమైన ఫలితాలను అందిస్తూ వైద్య రంగంలో కొత్త ఆశలు రేకెత్తిస్తోంది.జాన్స్ హాప్‌కిన్స్ యూనివర్సిటీకి చెందిన పరిశోధకులు రూపొందించిన ఈ ఏఐ సిస్టమ్‌కు 'మార్స్' అని పేరు పెట్టారు. ఇది కార్డియాక్ ఎంఆర్ఐ చిత్రాలను, రోగి ఆరోగ్య రికార్డులను సమగ్రంగా విశ్లేషించి, గుండెలో దాగి ఉన్న ప్రమాద సంకేతాలను గుర్తిస్తుంది. ముఖ్యంగా వైద్యులకు సైతం గుర్తించడం కష్టంగా ఉండే గుండె కండరాల మచ్చల (స్కారింగ్) నమూనాలను ఇది డీప్ లెర్నింగ్ టెక్నాలజీతో విశ్లేషిస్తుంది.ఈ పరిశోధన వివరాలు 'నేచర్ కార్డియోవాస్కులర్ రీసెర్చ్' జర్నల్‌లో ప్రచురితమయ్యాయి. జన్యుపరంగా వచ్చే 'హైపర్‌ట్రోఫిక్ కార్డియోమయోపతి' అనే గుండె జబ్బు ఉన్నవారిపై ఈ అధ్యయనం దృష్టి సారించింది. ప్రస్తుతం అమెరికా, ఐరోపాలో అనుసరిస్తున్న వైద్య మార్గదర్శకాలతో ప్రమాదాన్ని అంచనా వేయడంలో కచ్చితత్వం కేవలం 50 శాతంగా ఉంది. అయితే, 'మార్స్' మోడల్ ఏకంగా 89 శాతం కచ్చితత్వం చూపించింది. 40 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఈ కచ్చితత్వం 93 శాతంగా ఉండటం విశేషం."ప్రస్తుత విధానాల వల్ల కొందరు యువత ప్రాణాలు కోల్పోతుంటే, మరికొందరు అనవసరంగా డీఫిబ్రిలేటర్లతో జీవించాల్సి వస్తోంది. మా ఏఐ మోడల్ ద్వారా ఎవరికి ఎక్కువ ముప్పు ఉందో అత్యంత కచ్చితత్వంతో చెప్పగలం" అని సీనియర్ పరిశోధకురాలు నటాలియా ట్రయానోవా తెలిపారు. "ప్రస్తుత అల్గారిథమ్‌లతో పోలిస్తే ఈ ఏఐ మోడల్ మా సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. ఇది వైద్య సంరక్షణలో మార్పు తీసుకురాగలదు" అని కార్డియాలజిస్ట్ జోనాథన్ క్రిస్పిన్ అన్నారు. ఈ మోడల్‌ను మరింత మంది రోగులపై పరీక్షించి, ఇతర గుండె జబ్బులకు కూడా విస్తరించాలని పరిశోధకుల బృందం యోచిస్తోంది.

# నిఫా వైరస్ కలకలం...

**న్యూఢిల్లీ జూలై 5 ఆంధ్ర ప్రగతి :**
కేరళలో ప్రాణాంతక నిఫా వైరస్ మళ్లీ కలకలం రేపుతోంది. ఈ వైరస్ కారణంగా ఓ యువతి మృతి చెందింది. మరొకరు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో, రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు కీలక జిల్లాల్లో హైఅలర్ట్ ప్రకటించింది.
వివరాల్లోకి వెళితే, మలప్పురం జిల్లాకు చెందిన 18 ఏళ్ల ఇంటర్ విద్యార్థిని నిఫా బారిన పడి జులై 1న ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో మృతి చెందింది. తీవ్రమైన జ్వరం, వాంతులతో బాధపడుతున్న ఆమెను కొట్టక్కల్‌లోని ఆసుపత్రికి తీసుకురాగా, అప్పటికే బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఇదే సమయంలో, పాలక్కాడ్‌కు చెందిన 39 ఏళ్ల మహిళ కూడా ఇదే వైరస్‌తో బాధపడుతున్నట్లు తేలింది. వీరిద్దరి నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపగా, నిఫా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది.ఈ పరిణామంతో కేరళ ఆరోగ్య శాఖ వెంటనే రంగంలోకి దిగింది. ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్.. కోజికోడ్, మలప్పురం, పాలక్కాడ్ జిల్లాల్లో హైఅలర్ట్ జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ముందుజాగ్రత్త చర్యగా, మరణించిన యువతికి చికిత్స అందించిన 43 మంది ఆరోగ్య సిబ్బందిని క్వారంటైన్‌లో ఉంచారు.నిఫా అనేది జంతువుల నుంచి, ముఖ్యంగా గబ్బిలాలు, పందుల ద్వారా మనుషులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఇది సోకిన వారిలో తీవ్రమైన జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులతో పాటు మెదడువాపు (ఎన్‌సెఫలైటిస్) లేదా తీవ్ర శ్వాసకోశ సమస్యలకు దారితీస్తుంది. దీనికి నిర్దిష్టమైన చికిత్స లేకపోవడంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని అత్యంత ప్రమాదకరమైన వ్యాధుల్లో ఒకటిగా పరిగణిస్తోంది.

# చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

(మొదటి పేజీ తరువాయి)
ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సదస్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వాహకులను అభినందిస్తున్నా.. ఇలాంటి నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు.  అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని పక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం
కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## రాగమయమైన భారతీయ సంస్కృతిని పాశ్చాత్య సంస్కృతి రోగమయం చేసినది.

**-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే**





**ఆంధ్ర ప్రగతి జూపాడుబంగ్లా జులై 05:**ప్రపంచానికి ఆదర్శాన్ని అందించిన భారతీయ సంస్కృతి ఈనాడు పాశ్చాత్య పోకడల వలన దేశంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయని, రాగమయమైన భారతీయ సంస్కృతిని పాశ్చాత్య సంస్కృతి రోగమయం చేసినదని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూపాడుబంగ్లా మండలం, తరిగోపుల గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలలో భాగంగా మూడు రోజులపాటు ఇస్కాన్ ధర్మ ప్రచారకులు నిత్యతృప్తదాస్, శ్రీనివాస రామానుజ దాసు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. శ్రీమద్రామాయణం, మహా భారతం, భగవద్గీతలపై వారు చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీశ్రీశ్రీ గురుసిద్ధ నాగసాయి బ్రహ్మవిద్యా ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీ రామానంద స్వామీజీ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు గ్రామగ్రామాలలో నిర్వహించాలని అభిలశించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఆంజనమ్మ, అర్చకులు రామచంద్రయ్యస్వామి, గ్రామ పెద్దలు మందడి నారాయణరెడ్డి, మద్దికుంట నాగర్జునరెడ్డి, కొత్త నాగేశ్వరావు, ధర్మ ప్రచార మండలి సభ్యులు ఎ.శివశంకర రెడ్డి, పి. రామచంద్రుడు, స్థానిక భజన మండలి సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జూలై 10వ తేదీన మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం

**తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యం కావాలి.**

**తొలిసారి ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో మెగా పేరెంట్స్, టీచర్స్ నిర్వహణకు శ్రీకారం.**

**జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.**



**ఆంధ్రప్రగతి నంద్యాల, జూలై, 05:**
జిల్లాలో ఈ నెల 10వ తేదీన జరిగే మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశంలో తల్లిదండ్రులు భాగస్వాములై విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధికి సంబంధించిన చర్చలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.
జిల్లాలో 1336 ప్రభుత్వ పాఠశాలలు, 619 ప్రైవేటు పాఠశాలలు మొత్తంగా 1959 పాఠశాలల్లో కూడా ఈ నెల 10న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో ఉన్న 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కెజిబివిలో ఉన్న 27 జూనియర్ కళాశాలలు, మోడల్ స్కూల్ లో ఉన్న 20 జూనియర్ కళాశాలలతో పాటు, గిరిజన, సాంఘిక, బిసి వసతి గృహాల జూనియర్ కళాశాలతో పాటు జిల్లాలో ఉన్న 66 ప్రైవేటు కళాశాలలో కూడా సమావేశాలు నిర్వహిస్తారన్నారు. ఈ సమావేశాలలో తల్లిదండ్రులు ఖచ్చితంగా భావస్వామ్యులు కావాలని తద్వారా తమ పిల్లలను వారు ఏ స్థాయిలో చూడాలనుకుంటున్నారు ? అందుకు ఉపాధ్యాయులు వారిని ఏ విధంగా తీర్చిదిద్దాలనే విషయాలపై సూచనలు ఇవ్వాలన్నారు. అదే విధంగా పిల్లలందరికీ గత సంవత్సరంతో సాధించిన ఫలితాల ప్రోగ్రెస్ రిపోర్టు కార్డు, హెల్త్ కు సంబంధించిన రిపోర్టుతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం ఎంత మేరకు జమ అయ్యిందనే వివరాలను ప్రోగ్రెస్ రిపోర్టులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. సమావేశంలో ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులలో సమావేశమై వారి విద్యా పురోగతి గురించి వివరిస్తూ, క్రీడలు, పాఠశాల అభివృద్ధి పై తల్లిదండ్రులకు వివరించి అందుకు తగిన వీడియోలు ప్రదర్శించడంతో పాటు, ఆటల పోటీలు కూడా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
అనంతరం గ్రీన్ పాస్పోర్ట్ కార్యక్రమంలో భాగంగా మొక్కల మీద ప్రేమతో లీప్ యాప్ లో నమోదు చేసుకున్న పిల్లలందరికీ మొక్కలు అందజేసి "ఏక్ పేడ్ మాకే నామ్" (తల్లి పేరు మీద మొక్క)ను నాటించడం జరుగుతుందన్నారు. సజావుగా ఈ కార్యక్రమ నిర్వహణ కోసం ప్రతి పాఠశాలకు ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించడం జరుగుతోందన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రుల నుండి స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు పాల్గొనేలా ఆహ్వానం అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా అందజేస్తున్న భోజన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులకు పాల్గొంటారన్నారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ మిత్రా కిట్స్ ను పిల్లలందరికీ అందజేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలతో పాటు, అన్ని ప్రైవేటు పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలలో పేరెంట్స్, టీచర్స్ సమావేశం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అదే విధంగా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతోందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారమే ఆర్ఎస్ యు లక్ష్యం..!

**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 05:**
జులై5 రెవల్యూషనరీ విద్యార్థి సంఘం 12 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నంద్యాలలోని జిల్లా కమిటీ ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఆర్ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమల్ల శ్రీధర్ పాల్గొన్నారు మొదట జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఆర్ ఎస్ యు నెల్లూరు జిల్లా 12 వ మహాసభ లో అయన మాట్లాడుతూ ఆర్ ఎస్ యు 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12 సంవత్సరంలోకి అడుగు పెట్టిందనితెలిపారు. దేశం లో ప్రధానంగా తెలుగు రాష్టాల లో వెనుకబడిన ప్రాంతాల లో విద్య,వైద్యం, ఉపాధి తో పాటు అన్ని రంగాలు అభివృద్ధి చెందాలని 2014 జులై 5 తేది ఆర్ ఎస్ యు ఆవిర్భవించిందని తెలిపారు. సంఘం ఆవిర్భావం తర్వాత అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిందని తెలిపారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం అలుపెరగని పోరాటం చేసిందని అన్నారు.
ఉద్యమాలు చేసే సమయంలో నిర్బంధాలను కేసులను లెక్కచేయకుండా విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఆర్ఎస్యు అని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాకుండా స్వతంత్ర విద్యార్థి సంఘ గా ఏర్పడి ఈరోజు తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు,కర్ణాటకలో విస్తరించిన 42 వేల మంది సభ్యులు ఉన్న ఏకైక విద్యార్థి సంఘం ఆర్ఎస్ యు అని తెలిపారు. దేశంలో కార్పొరేట్ విద్యా కు వ్యతిరేకంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ విద్యా పరిరక్షణకు ఆర్ ఎస్ యు పోరాడుతుందని తెలిపారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వివక్ష లేకుండా దేశంలోని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అన్ని రంగాలు అభివృద్ధి చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల సాధనకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతామని తెలిపారు. విద్యార్థుల పక్షాన ఈ సమస్య వచ్చినా ముందుండి పోరాడాలని మహాసభ లో ఆర్ఎస్యు నాయకత్వానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ నంద్యాల పట్టణ అధ్యక్షులు కౌశిక్ అశోక. చాంద్ భాషా. విష్ణువర్ధన్. కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక బాధ్యతగా అల్ట్రాటెక్ సంస్థ వైద్య పరికరాల వితరణ చేయడం అభినందనీయం.

**- జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జూలై, 05:**
అల్ట్రాటెక్ సిమెంటు సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా పలు రకాల వైద్య పరికరాలను ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అందజేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో అల్ట్రాటెక్ సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి సుమారు రూ. 12 లక్షల విలువైన వైద్య పరికరాలను కలెక్టర్ సమక్షంలో సర్వజన ఆసుపత్రి వైద్యాధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... అల్ట్రాటెక్ సంస్థ వారు కార్పొరేట్ సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలను అందజేయడం సంతోషకరమన్నారు. ఇందులో ఒక ఈసిజి మెషిన్, 2 డెఫ్రిబిలేటర్స్, 1 సక్షన్ అప్పారేటస్, 2 వైన్ ఫైండర్స్ అందజేయడం జరిగిందన్నారు. ఈ వైద్య పరికరాల ద్వారా జిల్లా సర్వజన ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగ్గా సేవలు అందజేసే అవకాశం ఏర్పడిందన్నారు. అల్ట్రాటెక్ సంస్థ వారిని స్ఫూర్తిగా తీసుకొని మరింత మంది కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అంతకుముందు జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవల గురించి కలెక్టర్ అల్ట్రాటెక్ సంస్థ ప్రతినిధులకు వివరించారు.కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ మల్లీశ్వరి, యూనిట్ హెడ్ సాజేంద్ర కుమార్, సిఎస్ఆర్ అడ్మిన్ అంజన్ ప్రకాష్, సిఎస్ఆర్ హెడ్ సురేష్, సిఎస్ఆర్ మేనేజర్ గోపాల్ రెడ్డి, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా.ప్రసన్నకుమార్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి హరి ప్రియ మృతికి కారణమైన శ్రీ కీర్తన స్కూల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసు నమోదు చేసి, సీజ్ చేయాలి.

**చిన్నారి హరి ప్రియ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి.**

**ఆళ్లగడ్డ ఎంఈఓ ఆఫీసును ముట్టడించిన విద్యార్థి,యువజన,ప్రజా సంఘాలు.**








**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ జులై 05:**
ఆళ్లగడ్డ పట్టణంలో నిన్న శ్రీ కీర్తన స్కూల్ బస్ కింద పడి మృతి చెందిన హరి ప్రియ మృతికి పూర్తి స్థాయిలో డ్రైవర్ యొక్క నిర్లక్షం మరియు ఆ స్కూల్ యాజామాన్యం మే కారణమని ,రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బందేల ఓబులేసు రాష్ట్ర కార్యదర్శి పూల వెంకట్,డెమోక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ రియాజ్, ఏఐఎస్ఎ జిల్లా కార్యదర్శి నాగార్జున గిరిజన విద్యార్థి సంఘం రాయలసీమ జోనల్ ఇన్చార్జి ముడవత్ రవీంద్ర నాయక్, టీఆర్ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇండ్ల జయరాజు పి ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,కత్తి ఓబులేసు, ఏఐఎఫ్డిఎస్ జిల్లా సెక్రెటరీ దక్కా కుమార్, ఏవీఎస్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ నాగరాజులు మాట్లాడుతూ...ఇటీవల విద్యా వ్యస్థలో విద్యా కేవలం కొనుగోలు వస్తువు అయ్యింది అని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయివేట్ విద్యా సంస్థలు ఎలా తయారు అయ్యాయ్ అంటే డబ్బుకు మాత్రమె విలువ ఇస్తూ ఇవాళ విద్యార్థుల మాన ప్రాణాలు తీయడానికి తయారు అయ్యారని వారు అభిప్రాయపడ్డారు.ఆళ్లగడ్డ లో విద్యా వ్యాపారంగా మారడానికి ఏపీ సుమ అనే సంఘం పేరుతో రాష్టంలో ఈ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ కి గులాం కొడుతూ విచలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ పుస్తకాలు,అలాగే యూనిఫామ్ లాంటి విద్యార్థులకు ప్రతిదీ కొనుగోలు కేంద్రంగా ప్రయివేట్ విద్యాసంస్థలు వ్యాపారాలు చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఆల్లగడ్డ మండల విద్యాధికారిని పట్టణంలో ఏ ఒక్క ప్రయివేట్ స్కూల్ ని తనిఖీ చేయలేదని వారు అన్నారు.అందుకు గాను భవిష్యత్తు లో అల్లగడ్డ లోని అన్ని ప్రయివేట్ మరియు కార్పొరేట్ స్కూల్ లో రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఫీజులు పక్రియ మరియు విద్యా హక్కు చట్టం పైన ఉద్యమాలు చెపట్టబోతున్నాం అని వారు అన్నారు.

## తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 05:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏడాది పాలన విజయాలను వివరిస్తూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నంద్యాల 9 వార్డు లో వార్డు టిడిపి ఇంచార్జ్ చెన్నం శెట్టి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ తో కలిసి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి జరుగుతున్న కృషిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరి సురేష్ , కామిని మల్లికార్జున, సింహాద్రి ,సురేష్ బాబు ,పెద్ద మురళి, శంకర్, మాచా సురేష్ ,బోయ రామకృష్ణ , మిడత మురళి తదితరులు తెలుగుదేశం నాయకులు వార్డు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తగ్గించాలి.

**స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి. -ఆదానితో జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలి.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 05:**
సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈరోజు స్థానిక సంజీవనగర్ గేట్ సర్కిల్లో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన తెలపడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు తెలిపారు. అనంతరం సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలోనే విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15 ,485 కోట్ల భారం ప్రజలపై మోపింది.
అంతేకాక గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించేందుకు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నది కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి విద్యుత్ బారాలను మోపడం ప్రజలను దారుణంగా మోసగించడమేనని అన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉండగా విద్యుత్తు చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారు మంత్రి లోకేష్ స్మార్ట్ మీటర్లు బిగిస్తే ప్రజలు పగల గొట్టాలని అందుకు నాదే బాధ్యత అన్నారు నేడు నోరు మెదపడం లేదు,ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని గతంలో వారు డిమాండ్ చేశారు గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన ఏడాది కాలంలో నాలుగు సార్లు విద్యుత్తు చార్జీల బారాలను ప్రజలపై మోపాడు గృహవి నియోగాలకు సంబంధించిన విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు సిద్ధమయ్యారు.గతంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఆదానితో చేసుకున్న ఒప్పందాల వల్ల రానున్న 25 ఏళ్ల పాటు దాదాపు ఒక లక్ష పదివేల కోట్ల రూపాయల భారం ప్రజలపై పడుతుంది. ఈ ఒప్పందాలపై కూటమి ప్రభుత్వం కనీసం సమీక్ష కాని నోరు మెదపడం కానీ చేయడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ఏర్పాటును ఉపసంహరించుకోవాలని ఆదానితో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పట్టణ సమితిగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏఐటీయూసీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అమరవీరుల త్యాగానికి ప్రతీక మొహరం పండుగ.

**- సయ్యద్ హుస్సేన్ భాష ఖాద్రి.**



**ఆంధ్ర ప్రగతి పాణ్యం జులై 05:**అమరవీరుల త్యాగానికి ప్రతీకగా ప్రజలందరూ మొహరం పండుగను జరుపుకుంటారని అల్వార్ స్వామి చావిడి నిర్వాకులు సయ్యద్ హుస్సేన్ భాషా ఖాద్రీ,సయ్యద్ సమీర్ భాష ఖాద్రి అన్నారు.మండల కేంద్రం మెయిన్ బజార్లో గల అల్వార్ స్వామి చావిడి వద్ద మొహరం పండుగ పెద్ద సరిగెత్తు సందర్భంగా చావిడి నిర్వాహకులు సయ్యద్ హుస్సేన్ భాషా ఖాద్రి,సయ్యద్ సమీర్ భాష ఖాద్రి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా పెద్ద సరిగెత్తు వేడుకలు నిర్వహిస్తున్నారు.కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ అల్వార్ స్వామికి పతేహాలు నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.వచ్చిన భక్తాదులకు నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ చేయడం జరుగుతుందన్నారు.కావున ప్రజలందరూ ఐక్యమత్యంగా శాంతియుతంగా పెద్ద సరిగెత్తు వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.కార్యక్రమంలో బాల వీరయ్య,భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో

# హరిత బనగానపల్లె ర్యాలీ..!

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని బీసీ ఇందిరమ్మ సొంత నిధులతో రూ. 30 లక్షల విలువైన మొక్కలు
- కుండీలు కొనుగోలు చేసి.. మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం.
- హరిత బనగానపల్లె బహిరంగ సభలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తో కలిసి పాల్గొన్న కలెక్టర్ రాజకుమారి గణియా.
- బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి లో కలెక్టర్ తో కలిసి మొక్కలు నాటిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.
- బనగానపల్లెను పచ్చదనంతో నింపాలనే మహోన్నత ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.
- నేడు నాటిన ప్రతి మొక్కను సంరక్షించి.. చెట్లుగా మార్చాల్సిన బాధ్యత బనగానపల్లె ప్రజలదేనన్న మంత్రి.
- బనగానపల్లె రోడ్ డివైడర్ లపై విద్యార్థులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బీసీ ఇందిరమ్మ.
- హరిత బనగానపల్లె లక్ష్యంగా కడియం నర్సరీల నుంచి దాదాపు 5 వేల అరుదైన మొక్కలను తీసుకు వచ్చిన వైనం.
- పుట్టినరోజు సందర్భంగా మంత్రికి అభిమానులు, కార్యకర్తల నుంచి అభినందనలు వెల్లువ.










**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె జూలై 05:**

బనగానపల్లెను పచ్చదనంతో నింపాలనే మహోన్నత ఆలోచనతో ఈ మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని.. ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరిత బనగానపల్లె లక్ష్యంగా గౌరవ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని నేటి ఉదయం బనగానపల్లె మంత్రి క్యాంప్ కార్యాలయం నుంచి స్థానిక పెట్రోల్ బంకు సర్కిల్ వరకు విద్యార్థులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి - ఇందిరమ్మ దంపతులు భారీ ర్యాలీగా రావడం జరిగింది.
ర్యాలీ అనంతరం పెట్రోల్ బంకు సర్కిల్ వద్ద నిర్వహించిన హరిత బనగానపల్లె బహిరంగ సభలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తోపాటు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి - ఇందిరమ్మ దంపతులు పాల్గొన్నారు.
హరిత బనగానపల్లె బహిరంగ సభ అనంతరం పెట్రోల్ బంకు సర్కిల్ నుంచి బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రి వరకు నిర్వహించిన ర్యాలీలో బనగానపల్లె ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, కలెక్టర్ రాజకుమార్ గణియా, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.. అనంతరం బనగానపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ తో కలిసి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మొక్కలు నాటడం జరిగింది..అదేవిధంగా బనగానపల్లెలోని రోడ్డు డివైడర్లలో విద్యార్థులు యువతతో కలిసి బీసీ ఇందిరమ్మ మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తంగా రూ. 30 లక్షల విలువైన మొక్కలు - కుండీలు కొనుగోలు చేసి.. దాదాపుగా 5 వేల మొక్కలను నాటడం ద్వారా హరిత బనగానపల్లె సంకల్పానికి శ్రీకారం చుట్టడం జరిగింది.
మంత్రికి పుట్టినరోజు అభినందనల వెల్లువ
మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని పెద్ద ఎత్తున బనగానపల్లె నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ శాఖ ఉన్నతాధికారులు, ఆర్ అండ్ బీ శాఖ అధికారులు, డాక్టర్ లు, నియోజకవర్గం ప్రజలు, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

**మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ..**

తన పుట్టినరోజు సందర్భంగా బనగానపల్లెను పచ్చదనంతో నింపాలనే ఆలోచనతో ఈ మొక్కలు నాటే మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఈ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని పిలుపునిచ్చారు. గతంలో పచ్చగా ఉండే బనగానపల్లి నేడు ఎక్కడ చూసినా సిమెంట్ రోడ్లు, భారీ నిర్మాణాలతో కాంక్రీట్ జంగిల్ గా మారిపోయిందన్నారు. నేడు హరిత బనగానపల్లెగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో.. నా సతీమణి బీసీ ఇందిరమ్మ తన సొంత నిధులు రూ. 30 లక్షలతో మొక్కలు - కుండీలు కొనుగోలు చేసి.. మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.. తన అభిరుచికి అనుగుణంగా మంచి, అరుదైన మొక్కలు కోసం.. ప్రత్యేకంగా తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీల నుంచి ఈ మొక్కలను తీసుకురావడం జరిగిందన్నారు..ముందుగా రోడ్లపై డివైడర్లు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థల వంటి ప్రాంతాల్లో మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. మొక్కలు మేము నాటుతాం.. వాటిని సంరక్షించి చెట్లుగా పెంచే బాధ్యత బనగానపల్లె ప్రజలదేనన్నారు.. ముఖ్యంగా ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో విద్యార్థులు, యువత మరింత ఉత్సాహంతో పాల్గొనాలని మంత్రి ఆకాంక్షించారు.. ఈ సందర్భంగా బనగానపల్లెలో చెట్లను బతికించుకుందాం - పచ్చని బనగానపల్లెకు శ్రీకారం చుడదాం అన్న మంత్రి స్లోగన్ కు విద్యార్థులు ఉత్సాహంగా కేరింతలతో బదులిచ్చారు.. గతంలో ప్లాస్టిక్ రహిత బనగానపల్లె కార్యక్రమాన్ని ప్రారంభించి దాదాపు 80 శాతం పూర్తి చేశామన్నారు.. మిగిలిన 20 శాతం పూర్తి చేయాలంటే బనగానపల్లె వాసులు అందరూ సంపూర్ణ సహకారం అందించాలని చేతులెత్తి కోరుతున్నమన్నారు. మనం బనగానపల్లెలో ప్లాస్టిక్ నిర్మూలపై చేసిన పోరాటంపై నేడు చాలా చోట్ల చర్చ జరుగుతుందన్నారు.. నేడు నాటే ప్రతి మొక్కను పెంచి చెట్లుగా తీర్చిదిద్దితే అవి భవిష్యత్తులో మహా వృక్షాలుగా మారి ఎందరికో నీడనిస్తాయన్నారు.. గతంలో అశోకుడు చెట్లు నాటిన విషయం ఈనాటికి చెప్పుకుంటామని.. అలాగే నేడు మీరు నాటిన చెట్లను భవిష్యత్తులో మీకు గొప్ప జ్ఞాపకాలుగా మిగిలిపోతాయన్నారు..



**నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ..**

బనగానపల్లె పట్టణంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రజలు, విద్యార్థులు, యువత భారీ ఎత్తున తరలిరావడం సంతోషం కలిగించిందన్నారు. బనగానపల్లె పట్టణంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి - ఇందిరమ్మ దంపతుల ఆధ్వర్యంలో చాలా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్య - సంతోష - సుసంపన్న రాష్ట్రంగా చూడాలన్నదే గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అన్నారు.. మన గ్రామం మన ఇంటి మన నుంచి మార్పు మొదలైతేనే ఇటువంటి సామాజిక కార్యక్రమాలు విజయవంతం అవుతాయన్నారు.. ముఖ్యంగా ప్రజల భాగస్వామ్యం లేకుండా ఏ కార్యక్రమాన్ని విజయవంతం చేయలేమని.. కాబట్టి ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యి విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.. గతంలో ప్లాస్టిక్ రహిత బనగానపల్లె నినాదంతో ముందుకు వెళ్లి విజయవంతం చేశారన్నారు. మంచి నీరు, గాలి, ఆరోగ్యం, వాతావరణం కోసం బనగానపల్లె ప్రజలు ప్లాస్టిక్ ను పూర్తిగా వదిలేయడం చాలా సంతోషకరమైన విషయం అయితే దానిని నిరంతరాయంగా కొనసాగించాలని సూచించారు.. నేడు నాటే మొక్కలను జాగ్రత్తగా పెంచి పెద్ద చేయాల్సిన బాధ్యత విద్యార్థులదే అన్నారు. ఇంతటి మహోన్నత కార్యక్రమంలో తాను కూడా భాగస్వామ్యం కావడం సంతోషం కలిగించిందన్నారు.

**బీసీ ఇందిరమ్మ మాట్లాడుతూ..**

ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారికి బనగానపల్లె ను చూస్తే ఒక ఆశ్రమం తరహాలో పచ్చదనం కనిపించాలనే లక్ష్యంతో తామంతా కృషి చేస్తున్నామన్నారు. 6 నెలల క్రితం మొదలుపెట్టిన ప్లాస్టిక్ రహిత బనగానపల్లె కార్యక్రమానికి సహకరించిన షాపులు, యాజమాన్యాలు, విద్యార్థులు, యువత బనగానపల్లె ప్రజలకు ధన్యవాదాలఅన్నారు. విద్యార్థులు పాఠశాలల్లో ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బాటిల్ వాడటం పూర్తిగా మానేశారని.. నాతో ఆయా పాఠశాలల టీచర్లు, ప్రిన్సిపల్ లు చెప్తుంటే చాలా ఆనందం కలిగిందన్నారు.. నిజంగా ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో విద్యార్థుల పాత్ర ఎంతో గొప్పది అన్నారు.. ఇప్పటివరకు బనగానపల్లెలో ప్లాస్టిక్ రహిత బనగానపల్లె కార్యక్రమాన్ని 80 శాతం పూర్తి చేసామని.. ఇంకో 20 శాతం పూర్తి చేయడానికి బనగానపల్లిలో ఇప్పటికీ ప్లాస్టిక్ వాడుతున్న కొన్ని షాపులు సహకరించాలని కోరారు.. ప్లాస్టిక్ రహిత బనగానపల్లె కార్యక్రమం చేపట్టిన నేపథ్యంలోనే.. నాడు భవిష్యత్తులో బనగానపల్లె ను పచ్చదనంతో తీర్చిదిద్దామని మాటిచ్చామన్నారు.నేడు దానికి అనుగుణంగా బనగానపల్లె మొత్తం మొక్కలు నాటుతున్నామన్నారు.. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డికి విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా ఆమె పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.



## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు.

### విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి మహానంది జులై 05:**విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం గాజులపల్లె గ్రామంలో విద్యుత్ సిబ్బందితో కలిసి, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలను పరిశీలించారు. ఈనెల 9తేదిన జరిగే మౌలాలి స్వామి జార్తులలో, విద్యుత్ సరఫరా వల్ల ప్రజలకు ఎటువంటి అపాయం, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలన్నారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## ఘనంగా పీర్ల మధ్య సరిగెత్తు వేడుకలు.

**ఆంధ్ర ప్రగతి మహానంది జూలై 05:**దమహానంది మండలం గాజులపల్లె గ్రామంలో మొహరం పండుగ వేడుకల్లో భాగంగా శనివారం పీర్ల మధ్య సరిగెత్తు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీర్ల స్వాములకు ప్రజలు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫతేహాలు నిర్వహించారు. అనంతరం పీర్ల స్వాములను, సూచికలు ,దట్టిలతో అలంకరించి, గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు.

## గేట్ల మరమ్మతులకు నిధుల విడుదల చేసిన

## ప్రభుత్వానికి అభినందనలు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జులై 05:**



నీళ్ళు లేనప్పుడు చేపట్టవలసిన మరమ్మత్తులకు ... నీళ్ళు వదిలే ముందర నిధులు విడుదల చేసిన ప్రభుత్వానికి, ఆలస్యంగానైనా గేట్ల మరమ్మత్తులను పూర్తి చేసిన జలవనరుల శాఖ అధికారులకు రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి అభినందనలు తెలిపారు. నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా మాట్లాడుతూ..శ్రీశైలం రిజర్వాయర్ నుండి సుమారు 15 రోజుల ముందే నీటిని రాయలసీమ ప్రాజెక్టులకు తీసుకొనే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంతో నీటిని తీసుకునే అవకాశాన్ని రాయలసీమ కోల్పోయిందన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాయలసీమలో ఖరీఫ్ లో పంటలు సాగ చేసిన సుమారు 25 వేల నుండి 30 వేల ఎకరాల దున్నివేసిన దుస్థితి కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాయలసీమకు కీలకమైన పోతిరెడ్డిపాడు గేట్ల నిర్వహణకు 15 లక్షల రూపాయలు (15 కోట్ల రూపాయలు కాదు), బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ గేట్ల మరమ్మత్తులకై 12.5 లక్షల రూపాయల (12.5 కోట్ల రూపాయలు కాదు) నిధులు వెచ్చించి గేట్ల మరమ్మత్తులు చేయడానికి సుమారు ఐదు నెలల సమయం పట్టిందనీ ఆలస్యంగానైనా ప్రజల ఆకాంక్షలను గుర్తించి, చిన్న, చిన్న సాధారణ ప్రాజెక్టు గేట్ల నిర్వహణ పూర్తి చేసి రేపటి నుండి పోతిరెడ్డిపాడు నుండి నీటి విడుదల చేయడానికి సిద్ధమవుతున్న ప్రభుత్వానికి బొజ్జా అభినందనలు తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
ఆదివారం 6 జులై 2025

# రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి ఆధ్వర్యంలో

# కొత్తపల్లి గ్రామంలో తొలి అడుగు కార్యక్రమం..!

- వైసిపి ప్రభుత్వ హయంలో రాజధాని , పోలవరం నిర్మాణం గాలికొదిలేశారు.
- ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టించి ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు.
- త్వరలో రైతు ఖాతాలో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ.
- ఇంటింటికి కూటమి పాలనలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, తాతిరెడ్డి తులసి రెడ్డి.
- కొత్తపల్లి గ్రామంలో  తెలుగుదేశం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జులై 05:**
గత ఐదేళ్ల వైసిపి పాలనలో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులను పూర్తిగా గాలికి వదిలేశారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు విమర్శించారు.
ఈ సందర్భంగా నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలో మార్క్ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు కలసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. స్వయంగా ప్రజలని సమస్యలను అడిగి తెలుసుకోని మై టిడిపి ఆప్ నందు నమోదు చేయడం జరిగింది అలాగే అధికారులకు కూడా సమస్యలను వివరించి త్వరలో పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది.  కొత్తపల్లె కి విచ్చేసిన మంత్రి, ఎంపీ, నంద్యాల పరిశీలకులకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. పూల వర్షం కురిపిస్తూ ప్రజలు నీరాజనాలు పలికారు. ముందుగా గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ఆలయం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆర్థికంగా సర్వనాశనం చేశారన్నారని . కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన తల్లికి వందనం పథకం కింద ఇంట్లో చదివే ప్రతి విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు మంజూరు చేశారని తెలిపారు. అంతేకాకుండా 3 వేలు ఉన్న పెన్షన్ రూ. 4 వేలకు పెంచి ప్రతినెల 1వ తారీఖున సాయంకాలం లోపు 64 లక్షల పేద కుటుంబాలకు పింఛన్లు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దక్కుతుందని తెలిపారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాడని తెలిపారు. ప్రతి ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నారు. అన్నారు. అంతేకాకుండా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని తెలిపారు. మరో 20 ఏళ్లు రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఉండాలని చంద్రబాబునాయుడే ముఖ్యమంత్రి గా ఉండాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. ఎంపీ బైరెడ్డి శబరి మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంతో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటి వద్దకు వెళ్లి తెలియజేస్తామని తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రంలో చీకటి పాలన సాగిందని అన్నారు. అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఏపి లో అభివృద్ధి జరుగుతుందని మరో ఐదేళ్లలో అభివృద్ధి ఆంధ్ర ప్రదేశ్ గా మారుతుందన్నారు. నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి వైపు నడిపించే సమర్ధవంతమైన నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రం లో ఆర్థిక విధ్వంసం కొనసాగిందని మరో 50 ఏళ్లు అభివృద్ధిలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. ఇలాంటి తరుణంలో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. దేశానికే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ఒక రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. రాష్ట్రంలో 204 అన్నా క్యాంటీన్లను





ఏర్పాటు చేసి పేదలకు మూడు పూటలా కడుపునిండా అన్నం తినే భాగ్యాన్ని కూటమీ ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. పార్టీ కోసం బాగా కష్టపడిన కార్యకర్తలను గుర్తించి వారికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఆర్డిటి సమస్త సేవలను కొనసాగించండి.

### -సన్నల సాయిరాం రెడ్డి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై 05:**



ఆర్డిటి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలను పునరుద్ధరించాలని స్థానిక మహిళా కళాశాల లోని 500 మంది విద్యార్థులతో ప్రధానమంత్రి కి పోస్ట్ కార్డు ద్వారా విన్నవించడం జరిగింది. ఈ సంస్థ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాక దేశంలో అనేక వెనుకబడినటువంటి గ్రామాల్లో రైతుల, విద్యార్థులు ,మహిళలు క్రీడాకారులు అనేకమైనటువంటి వెనుకబడిన తరగతుల వారికి అనేక సేవా కార్యక్రమాలు కులాలకు, మతాలకు ప్రాంతాలకు అతీతంగా నిర్వహిస్తున్నారు ఈ సమస్త ద్వారా మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి  చొరవతో 15వ వార్డులో పూర్తిగా శిథిలావస్థలో ఉన్నటువంటి మహిళ జూనియర్ కళాశాలను దాదాపుగా మూడు కోట్ల రూపాయలతోనిర్మించడం జరిగింది. ఈ కళాశాల నూతన భవనం నిర్మాణం తర్వాత ప్రతి సంవత్సరం కూడా విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు హౌజ్ ఫుల్లేఅనే బోర్డు పెట్టాల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది కావున ఈ విద్యార్థులందరూ ప్రధానమంత్రి కి పోస్ట్ కార్డు ద్వారా మాలాంటి ఎంతోమంది కోసం పనిచేస్తున్నటువంటి ఈ సమస్తను కొనసాగించాలని విన్నవించడం జరిగింది. ఈ సమస్త ద్వారా ఎంతోమందిరైతులకు అనేక సేవా కార్యక్రమాలు మరియు మహిళలకు మహిళా సాధికారత కోసం అనేటువంటి కార్యక్రమాలు మరియు విద్యార్థులకు స్కాలర్షిప్లు ఎంతోమంది నిరుపేదలకు గృహ నిర్మాణం లాంటి అనేకమైనటువంటి కార్యక్రమాలు నిస్వార్ధంగా  కొనసాగించాలని  విజ్ఞప్తి చేస్తున్నాము అన్నారు.

## ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 05:**




నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్స్ కు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలని కోరుతూ చేపట్టిన నిరసన శనివారం నాలుగవ రోజుకు చేరుకున్నాయి. నిరసనలో భాగంగా హాస్పటల్ ఆవరణంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు నాగన్న అధ్యక్షత వహించగా సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న.బాల వెంకట్ సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ కార్యదర్శి ఎన్, చెన్నయ్య మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు లేక  కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంట్రాక్టర్ మాకు అసలే కనిపించడం లేదని ఇక్కడ ఉన్నటువంటి ఎస్ఓ కేజీ రెడ్డి మాత్రం మహిళా సెక్యూరిటీ గార్డ్స్ పైన అనునిత్యం వేధిస్తూ ఎదురు మాట్లాడితే మిమ్మల్ని ఉద్యోగాల నుంచి పీకి పడేస్తా మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో పోండి అని బెదిరిస్తున్నారని అన్నారు. మూడు నెలల పెండింగ్ వేతనాలు ఉంటే ఏ రకంగా బ్రతుకుతారు ఏ రకంగా తిండి తింటారు ఏ రకంగా పిల్లలకు ఫీజులు చెల్లిస్తారో వారే చెప్పాలని అన్నారు. ఎం ఓ యు లో 18, 600 ఉంటే 8 300 రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని దాదాపు 45 మంది సెక్యూరిటీగా చేయాల్సి ఉంటే కేవలం 37 మందితో మాత్రమే పని చేయించుకుంటూ పబ్బం గడుపుతున్నారని మిగతా ఎనిమిది మంది వేతనాలు ఎవరు తింటున్నారో నిగ్గు తేల్చాలని అన్నారు. వెంటనే  జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ గార్డ్స్ యూనియన్ నాయకులు లక్ష్మీ, హైమావతి, సుబ్బరాయుడు, ఎస్ లక్ష్మి రమాదేవి, లోకేష్, వినోద్, చిన్న చెన్నయ్య, బాలయ్యతో పాటు నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే సెక్యూరిటీ గార్డ్స్ అందరూ పాల్గొన్నారు.

## జంతువుల నుండి వచ్చే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

### సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త, డోన్.

**ఆంధ్ర ప్రగతి డోన్ జూలై 05:** 1885 సంవత్సరంలో గౌరవనీయులు శాస్త్రవేత్త  శ్రీ లూయి పాశ్చర్ గారు  కనుగొన్న రేబిస్ వ్యాధి యొక్క వ్యాక్సిన్ ను జూలై 6 తేదిన ఒక పిల్లాడి పై విజయవంతంగా ప్రయోగించారు.ఈ  రేబిస్ వ్యాధి కుక్క కాటు వల్ల మనిషికి వస్తుంది కాబట్టి  జూలై 6వ తేదిన జంతు కారక వ్యాధి నిరోధక దినోత్సవంగా పాటిస్తారు. మనకు రేబిస్ వ్యాధి, మెదడు వాపు, ఆంత్రాక్స్  మొదలగు వ్యాధులు జంతువుల నుండి వచ్చె వ్యాధులు. కావున జంతువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. ఒక్కొక్కసారి కుక్కకాటు వలన రేబిస్ వ్యాధి బారిన పడితే ప్రాణాలతో బయటపడడం చాలా కష్టం. కాబట్టి రేబిస్ రాకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవటం అవసరం. అయితే ఈ వ్యాధి విషయంలోనే.. అది శరీరంలో ప్రవేశించిన తర్వాత కూడా దానిని సమర్థంగా అడ్డుకునే టీకాలు సకాలంలో వేయిస్తె రేబిస్ రాకుండా చూసుకోవడం సాధ్యమేనని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. కాబట్టి జంతువుల పట్ల తగు జాగ్రత్తగా ఉండాలి. పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి.మనిషి ఇష్టంగా పెంచుకునే జంతువు కుక్క. కావునా ఏ ఇంటి ముందు చూసినా మొదట శునకమే కనిపిస్తుంది. ఇంటి కాపలాకోసం, సరదాగా దానితో గడపడంకోసం కుక్కలను ఇష్టంగా పెంచుతారు. కుక్కలకు సకాలంలో టీకాలు ఇప్పించకపోతే అవి కరిస్తే రేబిస్ వ్యాధిబారిన పడి చనిపోయే ప్రమాద ముందని వైద్యులు హెచ్చరిస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.కుక్క నోటి నుంచి వచ్చే లాలాజలం (జొల్లు) నీరులాంటి పదార్థం చాలా ప్రమాదకరమైంది. కుక్క కరిచిన వెంటనే సబ్బుతో శుభ్రంగా కడగాలి. ఆవెంటనే సమీపంలోని ఆసుపత్రిలో టీకాలు వేయించుకోవాలి. కుక్క కరిచిన రక్తం రాకున్నా విధిగా టీకా వేయించుకోవాలి. కుక్క కరిస్తే యాంటీరేబీస్ టీకా వేయించుకోవాలి.సరైన చికిత్స చేయించుకోని పక్షంలో ప్రాణాలకు ముప్పు ఉంటుందని గ్రహించాలి. కుక్క కాటుకు గురైన జంతువుల మాంసం వండుకొని తినడం మూలాన కూడా రేబిస్ వ్యాధికి గురవుతున్నారని వైద్యులు తెలిపారు. కుక్క కాటుకు గురైన ఆవు, గేదె, మేక, గొర్రెల పాలు త్రాగడం కూడ హానికరమని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

## సబ్ డివిజన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన 104 మంది నిందితులు.

**ఇందులో నంద్యాల ట్రాఫిక్ పోలీస్ వారు 60 కేసులు నమోదు.**

**ఒక్కొక్కరికి 1,000/- రూపాయల చొప్పున 1,04,000/- ల జరిమాన విధించిన న్యాయస్థానం.**

**రోడ్డు భద్రత,ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించిన పోలీస్ అధికారులు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జూలై 05:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి మంద. జావళి ఆల్ఫోన్స్ సూచనలతో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నంద్యాల సబ్ డివిజన్లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో స్కూలు,కాలేజీలు,ముఖ్యమైన కూడళ్లలో లారీ మరియు ఆటో అసోసియేషన్ వారికి వివిధ రకాలుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి  మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 104 మందిని గుర్తించి వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా ఇందులో ట్రాఫిక్ పోలీస్ వారు 60 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. కేసు నమోదు అనంతరం వారిని కోర్ట్ నందు హాజరు పరచగా కోర్టు వారు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున 1,04,000/-రూపాయలు జరిమాన విధించడం జరిగింది.
నంద్యాల సబ్ డివిజన్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో

## ప్రీ-ప్రైమరీ పేరెంట్స్ ఒరియెంటేషన్ కార్యక్రమం.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జూలై05:**
నెరవాటి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ప్రీ-ప్రైమరీ పేరెంట్స్ ఒరియెంటేషన్ సెషన్‌ను జూలై 5న అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ మొమీన్ ఫరాయతుల్లా తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రసంగిస్తూ, ప్రాథమిక విద్యా దశలో పిల్లలకు సరైన మార్గదర్శకత్వం ఎంత ముఖ్యమో వివరించారు. పాఠశాలలో అమలు చేస్తున్న మాంటెసరి బోధన విధానాలు, నెలవారీ విద్యా అభివృద్ధి కార్యకలాపాలు, పిల్లల సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఉపాధ్యాయులు, తరగతి క్రమం, బోధన విధానాలు, భాషా అభివృద్ధి, గణిత పునాది, సామాజిక నైపుణ్యాలు పెంపొందించే కార్యక్రమాలపై తల్లిదండ్రులకు వివరించారు. తల్లిదండ్రులు కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పాఠ శాలలో పిల్లలపై చూపించే శ్రద్ధ భోధనా విధానం తరగతి గదులు చాలా బాగున్నాయని ప్రశంసించారు. కార్యక్రమం అనంతరం పిల్లల తరగతుల సందర్శన ఏర్పాటు చేయబడింది.
ఈ ఒరియెంటేషన్ సెషన్ ద్వారా పాఠశాల మరియు తల్లిదండ్రుల మధ్య బలమైన అనుబంధం ఏర్పడుతుందని, రాబోయేరోజుల్లో ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.




# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

**ఒకేవేదికను పంచుకున్న థాక్రే సోదరులు**
**దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ**
**ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన**

ముంబై,**జూలై 5 ఆంధ్ర ప్రగతి :**
మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ థాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ థాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది.



త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు. కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. థాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# నకిలీ హెల్మెట్లపై కేంద్రం ఉక్కుపాదం..

## కఠిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్రాలకు ఆదేశం!

**నాణ్యతలేని హెల్మెట్ల తయారీ, అమ్మకాలపై కేంద్రం కఠిన వైఖరి**

**కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన ఆదేశాలు**

**బీఐఎస్ సర్టిఫైడ్ హెల్మెట్లనే వాడాలని వినియోగదారులకు విజ్ఞప్తి**

**గత ఏడాది 30కి పైగా దాడులు, వేల సంఖ్యలో నకిలీ హెల్మెట్ల స్వాధీనం**

**దేశవ్యాప్త తనిఖీల కోసం కలెక్టర్లు, పోలీసులకు ప్రత్యేక సూచనలు**

**జూలై 5 ఆంధ్ర ప్రగతి :**
ద్విచక్ర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారవుతున్న, అమ్ముడవుతున్న హెల్మెట్లపై ఉక్కుపాదం మోపింది. అటువంటి హెల్మెట్లను తయారుచేసే సంస్థలు, విక్రయించే రిటైలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఐఎస్ఐ మార్క్ ఉన్న, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సర్టిఫికేషన్ పొందిన హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని ప్రజలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ శనివారం




ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.
దేశంలో 21 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, రైడర్ల భద్రత అత్యంత ముఖ్యమని ప్రభుత్వం పేర్కొంది. మోటారు వాహనాల చట్టం-1988 ప్రకారం హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని గుర్తుచేసింది. రోడ్ల పక్కన అమ్మే నాణ్యత లేని హెల్మెట్ల వల్ల ప్రమాద సమయంలో ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. నాణ్యమైన హెల్మెట్ల వాడకం ద్వారా తలకు తీవ్ర గాయాలయ్యే ప్రమాదాలు తగ్గుతున్నప్పటికీ, ఈ విషయంలో ఇంకా చాలా చేయాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు.
హెల్మెట్ల నాణ్యతను నిర్ధారించేందుకు 2021లోనే కేంద్రం ఒక క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌ను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం, బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఐఎస్ఐ మార్క్ హెల్మెట్లను మాత్రమే విక్రయించాలి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 176 సంస్థలకు మాత్రమే నాణ్యమైన హెల్మెట్లు తయారు చేయడానికి బీఐఎస్ లైసెన్సులు ఉన్నాయి.
నిబంధనల అమలును పర్యవేక్షించడానికి బీఐఎస్ అధికారులు నిరంతరం ఫ్యాక్టరీలు, మార్కెట్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 500కు పైగా హెల్మెట్ నమూనాలను పరీక్షించగా, బీఐఎస్ మార్క్‌ను దుర్వినియోగం చేస్తున్న వారిపై 30కి పైగా సోదాలు నిర్వహించి, హెల్మెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఒక్క ఢిల్లీలోనే లైసెన్సులు రద్దయిన 9 సంస్థల నుంచి 2,500కు పైగా నాణ్యత లేని హెల్మెట్లను అధికారులు సీజ్ చేశారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగానికి కేంద్రం ఇప్పటికే లేఖలు రాసింది.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జులై 05:**
నంద్యాల బొమ్మల సత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో శనివారం బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు.
ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు, నిరుపేద రోగులకు అండగా ఉండేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అవసరమైన రోగులకు త్వరగా విడుదల చేస్తూ భరోసా కల్పిస్తున్నారని ఆమె వివరించారు. ఎంపీ గా తాను సీఎం రిలీఫ్ ఫండ్ కు సిఫారసు చేసిన వెంటనే బాధిత రోగులకు నిధులు విడుదల చేస్తూ వారి అకౌంట్ కే జమచేయడం జరుగుతుందని, అందులో భాగంగా నంద్యాల జిల్లా పరిధిలోని బాచుపల్లె గ్రామానికి చెందిన ముత్యాలపపాటి మహ్మద్ హుసేన్ కు రూ. 81311 వేలు, నంద్యాల ఎస్ బి ఐ కాలనీకి చెందిన అనకాల సుజాత కు రూ. 31278 వేలు, నంద్యాల జగజ్జనని నగర్ కు చెందిన చాకలి లక్ష్మీదేవికి రూ. 45000వేలు, నంద్యాల ముల్లాపేటకు చెందిన ముళ్ళ అస్మా కు రూ. 20000 వేలు, నంద్యాల మండలం అయ్యాలూరుకు చెందిన సయ్యద్ నజియా సుల్తానాకు రూ. 35000వేల చెక్కులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణి చేశారు.

# భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

**పరాయి మగాడి మోజులు హత్యలు**

**బాచుపపల్లిలో మరో ఘటన వెలుగులోకి**

హైదరాబాద్, **జూలై 5 ఆంధ్ర ప్రగతి :** ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు- చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది. తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు- తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.
-------------

# చదువుకుంటామన్న చిన్నారులకు అండ

**నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ**



అమరావతి,**జూలై 5 ఆంధ్ర ప్రగతి :** చదువంటేనే అమ్మో అని భయపడిపోతున్న కాలంలో..మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ-, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం అని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ. 9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు-, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

# పనివేళలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,**జూలై 5 ఆంధ్ర ప్రగతి :** వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక





# కన్నడ భాషపై మాట్లాడొద్దు..

## కమల్ హాసన్‌ను ఆదేశించిన కోర్టు

ప్రముఖ సినీ నటుడు, లోకనాయకుడు కమల్ హాసన్‌కు బెంగళూరు సివిల్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కన్నడ భాష లేదా సంస్కృతి గౌరవానికి భంగం కలిగించేలా ఇకపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆయన్ను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.
గత నెలలో తన 'థగ్ లైఫ్' సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కమల్ హాసన్ మాట్లాడుతూ "కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో తీవ్ర దుమారాన్ని రేపాయి. పలు కన్నడ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో వివాదం మరింత ముదిరి, కర్ణాటకలో 'థగ్ లైఫ్' సినిమా విడుదల కూడా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మహేశ్ వూరాలా.. కమల్ వ్యాఖ్యలపై బెంగళూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అడిషనల్ సిటీ సివిల్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్.ఆర్. మధు.. కన్నడ భాష, సాహిత్యం, భూమి, సంస్కృతికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రకటనలు చేయకుండా కమల్‌పై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతేగాక ఆగస్టు 30న జరగనున్న తదుపరి విచారణకు కమల్‌ను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ సమన్లు కూడా జారీ చేశారు

# వెంకీ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నిధి ?

ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం మూవీతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న వెంకటేష్ తన తర్వాతి సినిమాల విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సంక్రాంతి వస్తున్నాం సినిమాతో వచ్చిన సక్సెస్ ను కాపాడుకోవాలని ఏ కథ పడితే అది కాకుండా మంచి స్క్రిప్ట్ తో సినిమా చేయాలని చూస్తున్నారు విక్టరీ వెంకటేష్. వెంకీ తన తర్వాతి సినిమాను ఎవరితో చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ ఓ సినిమాను చేయబోతున్నట్టు ఇప్పటికే వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. వీరి కాంబినేషన్ లో రానున్న సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనైతే రాలేదు కానీ ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన వర్క్స్ వేగంగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రివిక్రమ్ సినిమాకు కథను లాక్ చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తి చేశారని అంటున్నారు. ఈ సినిమాకు వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం అనే టైటిల్ ను అనుకుంటున్నారని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో వెంకీ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు త్రివిక్రమ్ రైటర్ గా పని చేయగా ఆ రెండు సినిమాలూ మంచి హిట్లుగా నిలిచాయి. కానీ త్రివిక్రమ్ డైరెక్టర్ గా మారాక మాత్రం వీరిద్దరూ కలిసి పని చేసింది లేదు. ఇన్నేళ్లకు వీరిద్దరి కాంబోలో సినిమా రానుండటంతో ఈ కాంబినేషన్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ ఫిల్మ్ న్యూస్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. వెంకీ- త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటించనుండగా, అందులో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఒక హీరోయిన్ గా ఫిక్స్ అయినట్టు సమాచారం. త్వరలో సినిమాను మొదలుపెట్టి 2026 సమ్మర్ కు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఎప్పుడొచ్చినా ఆడియన్స్ అంచనాలకు తగ్గట్టే ఉంటుందని భావిస్తున్నారు. కాగా నిధి అగర్వాల్ ప్రస్తుతం హరి హర వీరమల్లు, ది రాజా సాబ్ సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.





# తెలుగు రాకపోయినా ఆ సినిమా 50 సార్లు చూశా

సపోర్టింగ్ రోల్స్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన వర్ష బొల్లమ్మ ఇప్పుడు టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా మారారు. మిడిల్ క్లాస్ మెలోడీస్, ఊరి పేరు భైరవకోన, స్వాతి ముత్యం లాంటి సినిమాలతో తెలుగు ఆడియన్స్ కు బాగా దగ్గరయ్యారు వర్ష బొల్లమ్మ. ఇప్పుడు తమ్ముడు సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకొచ్చిన వర్ష ఈ సినిమాలో ఓ హీరోయిన్ గా నటించారు. తమ్ముడు మూవీలో సప్తమి గౌడ మెయిన్ హీరోయిన్ గా నటించగా, వర్ష బొల్లమ్మ మరో ఫీమేల్ లీడ్ గా నటించారు. శుక్రవారం తమ్ముడు సినిమా రిలీజవగా, ఈ సినిమాలో వర్ష యాక్టింగ్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. తమ్ముడు సినిమా ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొన్న వర్ష బొల్లమ్మ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను ఆడియన్స్ తో షేర్ చేసుకున్నారు. ఈ ప్రమోషన్స్ లో వర్ష బొల్లమ్మ తన వ్యక్తిగత విషయాలతో పాటూ ఆమె ఇష్టాలను కూడా బయటపెట్టారు. తాను రవితేజ విక్రమార్కుడు సినిమాను 50 సార్లు చూశానని, సమ్మర్ హాలిడేస్ లో తాను 50 రోజులు తన కజిన్ వాళ్ల ఇంటికి వెళ్లగా అక్కడ తన కజిన్ సిస్టర్ ప్రతీ రోజూ విక్రమార్కుడు సినిమా చూసేదని, తన కజిన్ వల్ల తాను కూడా విక్రమార్కుడు సినిమాను చూడాల్సి వచ్చిందని వర్ష బొల్లమ్మ తెలిపారు. అప్పట్లో డీవీడీలు ఉండటంతో క్యాసెట్ వేసుకుని దాదాపు తాను ఉన్నన్ని రోజులు తన కజిన్ ఒకే సినిమాను చూసిందని, విక్రమార్కుడు లోని సాంగ్స్ అంటే తన కజిన్ కు ఎంతో ఇష్టమని, పాటల కోసం ప్రతీ రోజూ సినిమా మొత్తాన్ని చూసేదని, ఒకవేళ సినిమా వేయకపోతే ఆ రోజు ఆమెకు చాలా కోపం వచ్చేదని, దీంతో చేసేదేమీ లేక తాను కూడా విక్రమార్కుడు సినిమాను చూశానని వర్ష తెలిపింది. అయితే ఆ సినిమా చూసేటప్పుడు తనకు ఎక్కువగా తెలుగు రాదని, కానీ ఆ సినిమాలోని డైలాగ్స్ మొత్తం తనకు గుర్తున్నాయని, తెలుగు రాకపోయినా రెండు మూడు సార్లు చూశాక విక్రమార్కుడు సినిమా చాలా అద్భుతంగా అనిపించిందని ఆ రోజులను గుర్తు చేసుకున్నారు వర్ష బొల్లమ్మ.

# సెప్టెంబర్‌లో సెట్స్‌పైకి 'స్పిరిట్'





పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుసబెట్టి సినిమాలు చేస్తున్నాడు. 'ది రాజా సాబ్' చిత్ర షూటింగ్ చివరి దశలో ఉండగా హను రాఘవపూడితో 'ఫౌజీ' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ రెండు చిత్రాలు కూడా వేర్వేరు జోనర్లలో తెరకెక్కుతుండటంతో అభిమానులు ఈ సినిమాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమాల తర్వాత ప్రభాస్ నెక్స్ట్ చిత్రం దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో చేయనున్నాడు. 'స్పిరిట్' అనే టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తాడు. అయితే, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ నెలలో పట్టాలెక్కించేందుకు చిత్ర యూనిట్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ వార్తతో అభిమానులు ఈ సినిమా ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతోందా.. ఎప్పుడెప్పుడు ఈ సినిమా నుంచి వరుస అప్డేట్స్ వస్తాయా అని మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పెద్ది కోసం బుచ్చిబాబు నెక్స్ట్ లెవెల్ ప్లాన్..



ఇండస్ట్రీలో కొన్ని సినిమాల ఫలితాలు తర్వాత రాబోయే సినిమాలపై ప్రభావం చూపుతాయనే సంగతి తెలిసిందే. రీసెంట్ గా కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన థగ్ లైఫ్ సినిమా ఎఫెక్ట్ రామ్ చరణ్ సినిమా పెద్ది విషయంలో కూడా ఉంది. దానికి కారణం ఈ రెండు సినిమాలకూ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ కావడం. థగ్ లైఫ్ సినిమా డిజాస్టర్ లో రెహమాన్ పాత్ర కూడా ఉంది. ఆ సినిమాకు రెహమాన్ తన మార్క్ మ్యూజిక్ ఇవ్వడంలో విఫలమయ్యారు. దీంతో రెహమాన్ తమ హీరోతో చేస్తున్న పెద్ది సినిమాకు ఎలాంటి మ్యూజిక్ ఇస్తారోనని చరణ్ ఫ్యాన్స్ తెగ టెన్షన్ పడుతున్నారు. మణిరత్నం లాంటి తలలు పండిన డైరెక్టర్‌కే రెహమాన్ థగ్‌లైఫ్ లాంటి ఆల్బమ్ ఇస్తే, కేవలం ఉప్పెన అనుభవం మాత్రమే ఉన్న బుచ్చిబాబుకు ఎలాంటి మ్యూజిక్ ఇస్తారో అని కంగారు పడుతున్నారు. అయితే బుచ్చిబాబును అంత తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఉప్పెన సినిమా చేస్తున్నప్పుడు దేవీ శ్రీ ప్రసాద్ నుంచి ఛార్ట్‌బస్టర్ ఆల్బమ్ ను తీసుకున్న బుచ్చిబాబు ఇప్పుడు పెద్దికి కూడా అలాంటి ప్లానే వేశారట. పెద్ది సినిమాలో సాంగ్స్ కోసం బుచ్చిబాబు, రెహమాన్ కు ఒక్కో సాంగ్ కు మూడు రిఫరెన్సులు ఇచ్చి వాటిని బేస్ చేసుకుని తన సినిమాకు ది బెస్ట్ ఇవ్వమని కోరారట. అయితే బుచ్చిబాబు రిఫరెన్సులుగా ఇచ్చిన పాటల్లో ఎక్కువ శాతం ఒకప్పుడు రెహమాన్ ఇచ్చిన ఛార్ట్ బస్టర్ సాంగ్స్ ఉండటం విశేషం. ఇవన్నీ చూసి బుచ్చిబాబు కు మ్యూజిక్ పై ఎంత పట్టుందో తనకు అర్థమైందని రెహమాన్ తన డైరెక్టర్ గురించి రీసెంట్ గా ఓ సందర్భంలో ఎలివేషన్లు ఇస్తున్నారు. వాస్తవానికి థగ్ లైఫ్ సినిమాలో గొప్ప మ్యూజిక్ చేసేంత కథ కూడా లేదు. అయితే థగ్ లైఫ్ సినిమా డిజాస్టర్ తర్వాత ఉన్న అంచనాలను పెద్ది టీజర్ తోనే రెహమాన్ చాలా వరకు క్లియర్ చేశారు. గేమ్ ఛేంజర్ తో డిజాస్టర్ అందుకున్న చరణ్ ఫ్యాన్స్ కు పెద్ది మూవీకి సంబంధించిన ప్రతీ విషయంలోనూ కంగారు ఉండటం సహజం. కానీ రెహమాన్ మాటలు వింటుంటే బుచ్చిబాబు పెద్ది విషయంలో తాను అనుకున్న అవుట్‌పుట్ వచ్చే వరకు ఎవరినీ అంత ఈజీగా వదిలేలా కనిపించడం లేదు. ప్రస్తుతం పెద్ది షూటింగ్ నిర్విరామంగా జరుగుతుంది. ఈ నెలలోనే సాంగ్స్ షూట్ కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది సినిమా రిలీజవనుండగా, ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు.

# రేపిస్టులు ఎంపీలు అవుతుంటే లేని బాధ, రణ్‌బీర్‌పై ఎందుకు?: గాయని చిన్మయి





ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 'రామాయణం' చిత్రంలో శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటించడంపై ఓ నెటిజన్ అభ్యంతరం వ్యక్తం చేయగా, అత్యాచారాలకు పాల్పడిన వారు ఎన్నికల్లో గెలుస్తున్నప్పుడు లేని బాధ, ఓ నటుడి ఆహారపు అలవాట్లపై ఎందుకంటూ ఆమె ఘాటుగా ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో కొత్త దుమారం రేగింది. వివరాల్లోకి వెళితే.. 'బీఫ్ తినే రణ్‌బీర్ రాముడి పాత్ర పోషించడమేంటి? మన కర్మ!' అని ఓ సోషల్ మీడియా యూజర్ పోస్ట్ చేశారు. దీనిపై స్పందించిన చిన్మయి, "దేవుడి పేరుతో ఓ బాబాజీ రేప్ చేస్తాడు... జైల్లో నుంచి బయటకు వచ్చి ఎన్నికల్లో ఓట్లు కూడా సంపాదించి గెలవొచ్చు... ఇదే భక్త్ ఇండియా. అలాంటప్పుడు ఎవరో ఏదో తిన్నారంటే అదేం పెద్ద సమస్య కాదు కదా?" అంటూ బదులిచ్చారు.
చిన్మయి వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొందరు ఆమెకు మద్దతు పలకగా, మరికొందరు విమర్శించారు. 'ఒక చెడ్డ పనిని మరోదానితో ఎలా పోలుస్తారు?' అని ఓ వ్యక్తి ప్రశ్నించగా, "రేపిస్ట్ ఎంపీగా గెలిస్తే మీకు ఏమీ అనిపించదు. కానీ బీఫ్ తినే వ్యక్తి రాముడి పాత్ర పోషిస్తే మాత్రం గుండెల్లో మంట. ఈ విషయంలో మీకేం అనిపించట్లేదా?" అని ఆమె ఎదురు ప్రశ్నించారు. తనను విమర్శించిన మరికొందరికి కూడా చిన్మయి తనదైన శైలిలో సమాధానాలు ఇచ్చారు. కాగా, నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో 'రామాయణం' చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా, హన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ వంటి దిగ్గజాలు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 దీపావళికి విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.